**జిల్లా విద్యాశాఖాధికారి వారి కార్యవర్తనములు, పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు.**
**ప్రస్తుతం: శ్రీమతి ఆర్.యస్. గంగా భవాని, యం.యస్సీ, బి.ఇడి.,**

<u>ఆర్.సి.నెం.స్పెషల్/2017</u> <u>ది. 30-10-2017</u>

**విషయం:-** విద్య - ప్రాథమిక మరియు ఉన్నత విద్య - విద్యా సంవత్సరములో బాలల దినోత్సవం సదర్భమున నిర్వహించవలసిన ఆటలు మరియు కరిక్యులర్, కో-కరిక్యులర్ అంశములు - నిర్వహించమని తెలియజేయుట - గురించి.

**సూచిక:-** జిల్లా కలెక్టర్, పశ్చిమ గోదావరి జిల్లా, వారి మౌఖిక ఆదేశములు.

---xxx---

జిల్లా కలెక్టర్, పశ్చిమ గోదావరి జిల్లా వారిచే నిర్వహించబడిన విద్యాశాఖ సమీక్ష సమావేశములో ఇవ్వబడిన ఆదేశముల ప్రకారం జిల్లాలోని అన్ని ప్రభుత్వ / ఎయిడెడ్ ప్రాథమిక, ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలలలో బాలల దినోత్సవం (నవంబర్ -14) పురస్కరించుకొని ఈ దిగువున తెల్పిన షెడ్యూలు ప్రకారం విద్యార్థినీ విద్యార్థులకు ఆటలు మరియు కరిక్యులర్, కో-కరిక్యులర్ అంశములు నాలుగు స్థాయిలలో నిర్వహించి బహుమతులను ఇవ్వవలసినదిగా జిల్లాలోని అందరు ప్రధానోపాధ్యాయులను అదేశించడమైనది. పాఠశాల స్థాయిలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కాంప్లెక్స్ స్థాయిలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండల స్థాయిలో మండల విద్యాశాఖాదికారులు, డివిజన్ లెవెల్‌లో ఉపవిద్యాశాధికారులు, జిల్లా స్థాయిలో ఉపవిద్యాశాఖాదికారి, ఏలూరు వారు నోడల్ అఫీసర్లుగా వ్యవహరించుదురు.

- 1, 2, 3 తరగతుల విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల స్థాయి, కాంప్లెక్స్ స్థాయిలలో దిగువ షెడ్యూలు ప్రకారం నిర్వహించవలెను. పాఠశాల స్థాయిలో ప్రధానోపాధ్యాలు, కాంప్లెక్స్ స్థాయిలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వీటిని నిర్వహించవలెను.

1. కలర్-కలర్, 2. వస్తున్న - వస్తున్న 3. మిస్సింగ్ పదాలు (తెలుగు/ ఇంగ్లీష్)

| | |
|---|---|
| పాఠశాల స్థాయి | **6-7 నవంబర్-2017** |
| కాంప్లెక్స్ స్థాయి | **8-9 నవంబర్-2017** |
| బహుమతి ప్రధానోత్సవం | **నవంబర్-14** |

- 4, 5 తరగతుల విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల స్థాయి, కాంప్లెక్స్ స్థాయిలో, మండల స్థాయిలో, జిల్లా స్థాయిలలో దిగువ షెడ్యూలు ప్రకారం నిర్వహించవలెను. పాఠశాల స్థాయిలో ప్రధానోపాధ్యాలు, కాంప్లెక్స్ స్థాయిలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండల స్థాయిలో మండల విద్యాశాఖాధికారి, జిల్లా స్థాయిలో ఉపవిద్యాశాఖాదికారి, ఏలూరు వారు వీటిని నిర్వహించవలెను.

1. హప్పింగ్, 2. రన్ & టచ్, 3. వక్తృత్వం, 4. పద్య పఠనం

| | |
|---|---|
| పాఠశాల స్థాయి | **6-7 నవంబర్-2017** |
| మండల స్థాయి | **8-9 నవంబర్-2017** |
| డివిజన్ స్థాయి | **10-11 నవంబర్-2017** |
| జిల్లా స్థాయి | **12-13 నవంబర్-2017** |
| బహుమతి ప్రధానోత్సవం | **నవంబర్-14** |

- 6, 7, 8 తరగతుల విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల స్థాయి, మండల స్థాయిలో, జిల్లా స్థాయిలలో దిగువ షెడ్యూలు ప్రకారం నిర్వహించవలెను. పాఠశాల స్థాయిలో ప్రధానోపాధ్యాలు, కాంప్లెక్స్ స్థాయిలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండల స్థాయిలో మండల విద్యాశాఖాధికారి, జిల్లా స్థాయిలో ఉ పవిద్యాశాఖాదికారి, ఏలూరు వారు వీటిని నిర్వహించవలెను.

1. కోకో, 2. టెన్నికాయిట్, 3. త్రోబాల్, 4. వ్యాసరచన

| | |
|---|---|
| పాఠశాల స్థాయి | **6-7 నవంబర్-2017** |
| మండల స్థాయి | **8-9 నవంబర్-2017** |
| డివిజన్ స్థాయి | **10-11 నవంబర్-2017** |
| జిల్లా స్థాయి | **12-13 నవంబర్-2017** |

బహుమతి ప్రధానోత్సవం నవంబర్-14

- **9, 10 తరగతుల విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల స్థాయి, మండల స్థాయిలో, జిల్లా స్థాయిలలో దిగువ** షెడ్యూలు ప్రకారం నిర్వహించవలెను. పాఠశాల స్థాయిలో ప్రధానోపాధ్యాలు, కాంప్లెక్స్ స్థాయిలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండల స్థాయిలో మండల విద్యాశాఖాధికారి, జిల్లా స్థాయిలో ఉపవిద్యాశాఖాదికారి, ఏలూరు వారు వీటిని నిర్వహించవలెను.

**1. కోకో, 2. టెన్నికాయిట్, 3. త్రోబాల్, 4.** వ్యాసరచన

| | |
|---|---|
| పాఠశాల స్థాయి | **6-7** నవంబర్-**2017** |
| మండల స్థాయి | **8-9** నవంబర్-**2017** |
| డివిజన్ స్థాయి | **10-11** నవంబర్-**2017** |
| జిల్లా స్థాయి | **12-13** నవంబర్-**2017** |
| బహుమతి ప్రధానోత్సవం | నవంబర్-**14** |

పాఠశాల స్థాయిలోని విజేతల వివరములను కాప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు, కాంప్లెక్స్ స్థాయిలోని విజేతల వివరములను మండల విద్యాశాఖాదికారికి, మండల స్థాయిలోని విజేతల వివరములను డివజన్ స్థాయిలో నిర్వహించుటకు సంబందిత ఉపవిద్యాశాఖాదికారివారికి, డివిజన్ స్థాయిలోని విజేతల వివరములను ఉపవిద్యాశాఖాదికారి, ఏలూరు వారికి అందజేయవలెను. ఉపవిద్యాశాఖాదికారి, ఏలూరు వారు జిల్లా స్థాయిలో నిర్వహించి సదరు వివరములను జిల్లా విద్యాశాఖాదికారి కార్యాలయమునందు అందజేయవలెన్ను.

ప్రతి స్థాయిలోనూ బహుమతి ప్రధానోత్సవం జరుపవలెను. ఇందుకవసరమైన నిధులు సర్వ శిక్షా అభియాన్ ద్వారా మంజూరు అయిన గ్రాంటుల నుండి మరియు దాతల నుండి సేకరించబడిన విరాళముల నుండి ఖర్చు చేయవలెను.

సదరు పోటీలు నిర్వహించవలయును. ఈ పోటీలు నిర్వహించు విధానం కొరకు విద్యాశాఖ, యస్.యస్.ఎ ద్వారా పాఠశాలలకు మంజూరు చేయబడిన వివిధ హ్యాండ్ బుక్స్‌ను అనుసరించవలసియున్నది.

వివిధ స్థాయిలలో ప్రధానోపాధ్యాయులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండల మరియు ఉప విద్యాశాఖాధికారులు ఈ ఉత్తర్వులలో తెలుపబడిన తేదీలలో మరియు ప్రదేశములో నిర్వహించబడునట్లుగా వారి వారి బాధ్యతలు నిర్వహించవలెను. సదరు ఉత్తర్వుల అమలులో ఏ స్థాయిలో అయిననూ నిర్లక్ష్యం వహించిన యెడల వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకొనబడును.

సం/- ఆర్ యస్ గంగాభవాని<br>
జిల్లా విద్యాశాఖాధికారి,<br>
పశ్చిమ గోదావరి, ఏలూరు.

కాపీ టు<br>
అందరు ఉప విద్యాశాఖాధికారులకు,<br>
మండల విద్యాశాఖాధికారులకు,<br>
స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు,<br>
అందరు ప్రధానోపాధ్యాయులకు.